జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 7 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 10

టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాల్లో పటిష్ట భద్రత

- జేఎన్టీయూ, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలను పరిశీలించిన అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్
- అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజాజ్యోతి: టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు జరిగేలా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా రామగుండం

మిగతా 2 లో...



ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- దీపావళి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు లక్ష్యం
- జగిత్యాల నియోజకవర్గంలో 3,360 ఇళ్లు మంజూరు.. దాదాపు 2 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి దశలో
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. దీపావళి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేయనున్నారని తెలిపారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నిగా లాస్యప్రియ–భూమేశ్వర్, బుగ్గారం రాజు, పాలెపు లక్ష్మి–గంగనర్సయ్య, అంతడుపుల లక్ష్మి–రాజం కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లను, కుమ్మరిపల్లి గ్రామంలో తాటి పాముల చంద్రకళ–అంజన్న దంపతుల ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే సోమ రాధమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన వేదికను ప్రారంభించారు. నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు చీరలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి 3,360 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, దాదాపు 2 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తికావస్తున్నాయని వెల్లడించారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరడం ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత నిస్తోందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం

మిగతా 2 లో...

సంక్షేమ పథకాలే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది...



- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- మండలంలో పలు ధాన్యం కొనుగోలు సెంటర్లో ప్రారంభం

రామడుగు, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) సంక్షేమ పథకాలే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం రామడుగు మండలంలోనీ కొక్కర కుంట,మోతే,రామడుగు,షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ – ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి,రైతును ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రైతులు దళారుల మోసాలకు గురికాకుండా,తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లబ్ధి పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను,స్మార్ట్ రేషన్ కార్డులను,ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెటింగ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి ఎమ్మార్వో రాజ మల్లయ్య, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్,సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, మురళి కృష్ణారెడ్డి, సర్పంచుల పోరం

మిగతా 2 లో...

జగిత్యాలలో దత్తత బాలుని వివాదానికి సామరస్య పరిష్కారం

- జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవతో ముగిసిన వివాదం
- హిందూ దత్తత మరియు నిర్వహణ చట్టం–1956 ప్రకారం ప్రక్రియ పూర్తి
- న్యాయస్థాన విజ్ఞప్తి ఉపసంహరణకు ప్రభుత్వానికి నివేదిక



జగిత్యాల, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన ఒక దత్తత వ్యవహారానికి జిల్లా పరిపాలనా యంత్రాంగం చొరవతో సామరస్యపూర్వక పరిష్కారం లభించింది. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనే ఆరోపణలతో చిక్కుల్లో పడిన

మిగతా 2 లో...

ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- డీఎంహెచ్ఓ డాక్టర్ వై. పవిత్ర



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజాజ్యోతి: పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిఘా పెంచారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుతున్నవైద్య సేవలు,సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వైద్యులు, సిబ్బంది విపరాలు, రోగుల రికార్డుల నిర్వహణ, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య పరిస్థితులు, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ వై. పవిత్ర మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి సంబంధిత చట్టాలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించడంతోపాటు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు

మిగతా 2 లో...

జగిత్యాలలో దత్తత బాలుని వివాదానికి సామరస్య పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి...)

ఈ ఉదంతాన్ని జిల్లా యంత్రాంగం పూర్తిగా మానవతా దృక్పథంతో, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించింది. చిన్నారి భవిష్యత్తును ప్రభావితం చేసే సున్నితమైన అంశం కావడంతో, ఈ వ్యవహారాన్ని అధికారులు ప్రత్యేకంగా పరిగణించారు. వివాదం ఇలాగే కొనసాగితే చిన్నారి సంక్షేమం, మానసిక ప్రశాంతత, భవిష్యత్తు భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో ఈ దిశగా త్వరితగతిన చర్యలు చేపట్టారు. కేవలం సాంకేతిక, పరిపాలనాపర మైన విషయాలకే పరిమితం కాకుండా.. బాలుని విద్యాభ్యాసం, ఆరోగ్యం, కుటుంబ రక్షణే లక్ష్యంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ వివాదానికి చట్టబద్ధమైన ముగింపు పలికారు.



చట్టబద్ధంగా ప్రక్రియ పూర్తి:

హిందూ దత్తత మరియు నిర్వహణ చట్టం–1956 ప్రకారం, స్థానిక జగిత్యాల ఉప రిజిస్ట్రార్ కార్యాలయంలో దత్తత ప్రక్రియను చట్టబద్ధంగా పూర్తి చేశారు. బాలల సంక్షేమ అధికారుల సమక్షంలో ఈ ప్రక్రియ జరగడంతో చిన్నారి భవిష్యత్తుకు పూర్తి చట్టపరమైన భరోసా లభించింది. సంబంధిత కుటుంబాల మధ్య నెలకొన్న విభేదాలను తొలగించి, సామరస్య వాతావరణంలో ఈ వివాదాన్ని పరిష్కరించడం ద్వారా బాలుడు సురక్షితమైన కుటుంబ వాతావరణంలో పెరిగేందుకు, భవిష్యత్తులో అన్నిరకాల చట్టపరమైన హక్కులను పొందేందుకు మార్గం సుగమమైంది.

న్యాయస్థాన విజ్ఞప్తి ఉపసంహరణ:

దత్తత సమస్య చట్టబద్ధంగా మరియు శాంతియుతంగా పరిష్కారం కావడంతో, ఈ వ్యవహారానికి సంబంధించి గతంలో ఉన్నతాధికారుల వద్ద దాఖలు చేసిన న్యాయస్థాన విజ్ఞప్తిని ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా పరిపాలనా యంత్రాంగం తెలిపింది. చిన్నారి ప్రయోజనాల దృష్ట్యా న్యాయపరమైన వివాదాన్ని మరింత పొడిగించకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ఈ చొరవ ప్రభుత్వ పరిపాలనలో చట్టబద్ధతతో పాటు మానవతా విలువలకు ఇచ్చే ప్రాధాన్యతను నిరూపించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాల్లో పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ శుక్రవారం పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, సిబ్బంది విధుల నిర్వహణ, పరీక్షల సజావుగా నిర్వహణకు తీసుకున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాలే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది...

(మొదటి పేజీ తరువాయి...)

అధ్యక్షులు అనంతరెడ్డి, మల్లేశం, ఓం ప్రకాష్, అంజలి, శైలజ అశోక్, జాడి లక్ష్మి బుచ్చన్న భవాని ప్రవీణ్, మొయిజ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మురళి కృష్ణారెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం, ఓం ప్రకాష్, అంజలి, శైలజ అశోక్, జాడి లక్ష్మి బుచ్చన్న భవాని ప్రవీణ్ ,మొయిస్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి...)

అందించాలని సూచించారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



(మొదటి పేజీ తరువాయి...)

కొనుగోళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సాగునీరు, విద్యుత్ కొరత లేకుండా రైతులకు చివరి దశ వరకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇటిక్యాల–రామారావుపల్లి బ్రిడ్జి పనులు దాదాపు పూర్తయ్యాయని, అప్రోచ్ రోడ్డు, చెక్‌డ్యాం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, శేఖర్ రెడ్డి, సర్పంచులు నీరటి శ్రీనివాస్, మహేందర్, బెజ్జంకి మోహన్, ప్రసాద్, మల్లేశం, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నె రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సురేందర్ నాయక్, మాజీ సర్పంచ్ సామల్ల వేణు, పీఏసీఎస్ డైరెక్టర్ యేలేటి జలేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, నాయకులు జగన్, సుర జగన్ మోహన్ రెడ్డి, నల్ల పవన్, రాజశేఖర్, బాలరాజు, నందయ్య, భూమయ్య, రాజులతో పాటు గ్రామ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీర్ పూర్ సహకార సంఘంలో రైతు సదస్సు

- చేపల పెంపకానికి రుణాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన





బీర్ పూర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండల పరిధిలోని సహకార సంఘం ఆవరణలో శుక్రవారం సహకార సంఘం అధ్యక్షుడు ముప్పాల రామ చంద్ర రావు అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ ప్రోత్సాహానికి చేపల పెంపకం చేపట్టే వారికి ఒక యూనిట్‌కు రెండు లక్షల యాభై వేల రూపాయల వరకు రుణం అందిస్తామని ప్రతినిధులు ప్రకటించారు. దీనిపై సలహాదారు సాయి కృష్ణ రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సంఘం పరిధిలో డ్రోన్ సదుపాయం, భూసార పరీక్షల కేంద్రం, స్మార్ట్ మోటార్ ఆపరేటింగ్ మీటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరోవైపు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గి భూగర్భ జలాలు పడిపోయినందున రైతులు పూర్తిగా వరి వేయకుండా, ప్రత్యామ్నాయంగా పెసర్లు, మినుములు, జొన్నలు, వేరుశనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్, కూరగాయల సాగు చేపట్టాలని అధికారులు సూచించారు. భూమి సంరక్షణ కోసం రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ, జీవ ఎరువులు వాడాలని, వరి కొయ్యలను కాల్చకుండా కుళ్ళింపజేయాలని, నీటి పొదుపు కోసం ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని కోరారు. ఈ సదస్సులో నాబార్డ్ ప్రతినిధి దిలీప్, ఉద్యానవన అధికారి లత, మండల వ్యవసాయ అధికారి తిరుపతి, బ్యాంకు మేనేజర్లు లక్ష్మి , హనుమంతరావు, కొల్వాయి సంఘం అధ్యక్షులు నవీన్ రావు, బీర్ పూర్ గ్రామ సర్పంచ్ హరీష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, ప్రవళిక, సొసైటీ అధికారులు తిరుపతి, రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి, నవంబర్ 6, ప్రజాజ్యోతి మండల పరిధిలోని 33 కేవీ గుల్లకోట విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో నవంబర్ 7న (శనివారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గుల్లకోట వ్యవసాయ, గుల్లకోట ఎక్స్‌ప్రెస్, చర్లపల్లి, ఎండపల్లి, కొండాపూర్, ఆత్మకూర్ ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

ఐదు నెలలుగా కబ్రిస్తాన్‌లో చీకట్లే..

- అంత్యక్రియలకు ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు



రాయికల్ నవంబర్ 06 (ప్రజాజ్యోతి) పట్టణంలోని ముస్లిం కబ్రిస్తాన్‌లో ఐమాక్స్ లైట్లు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదు నెలలుగా లైట్లు వెలగకపోవడంతో కబ్రిస్తాన్ అంధకారంలోనే ఉంటోంది. దీంతో రాత్రి సమయంలో అంత్యక్రియలకు హాజరయ్యే వారు చీకట్లో అవస్థలు పడుతున్నారు. కబ్రిస్తాన్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి పనిచేయకపోవడం పట్ల ముస్లిం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, అధికారులు స్పందించి ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేపట్టి, రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ముస్లిం ప్రజలు కోరుతున్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు పెంచాలి

- పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో



కొడిమ్యాల, నవంబర్ 6, (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎన్. శ్రీనివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ల్యాబ్, ఫార్మసీ, ఔషధ నిల్వ గదులను పరిశీలించారు. క్షయవ్యాధి అనుమానితులను త్వరగా గుర్తించేందుకు కఫం నమూనాల సూక్ష్మదర్శిని, స్మియర్ పరీక్షల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఆదేశించారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో సిరిసిల్ల పోక్సో కోర్టు కీలక తీర్పు
- మైనర్ బాలికకు 30,000/- రూపాయల పరిహారం చెల్లించాలని వెల్లడించిన న్యాయస్థానం
- బాలికలు వేధింపులపై నిర్భయంగా పోలీసులను సంప్రదించండి
- దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



వేములవాడ,నవంబర్,6:ప్రజాజ్యోతి వేములవాడ పోలీస్ స్టేషన్లో నమోదైన మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్లపోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన ముద్రకోల చరణ్ అను అతడు సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒక మైనర్ అమ్మాయి తో పరిచయం పెంచుకొని లైంగిక వేధించినాడు. బాలిక తల్లి ర్యాదు మేరకు ముద్రకోల చరణ్ మీద వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.దర్యాప్తు అనంతరం డీఎస్పీ నాగేంద్రచారి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసినాడు.కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్ ,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ గారు వాదించగా, ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన చరణ్ కు 20 సంవత్సరాలు జైలు శిక్ష, 1000/– జరిమానతో పాటుగా మైనర్ బాలికకు 30,000/– రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు వెల్లడించారు. మ హిళ లు, బాలిక ల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని,సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వీరప్రసాద్, ఎస్.ఐ శ్రావణ్ యాదవ్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఝాన్సి, కోర్టు కానిస్టేబుల్ , మహేందర్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

■ సర్పంచ్ ముడావత్ సరోజచంద్రు నాయక్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏఎంసీ చైర్మన్ దేవానందం, పాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, సర్పంచ్ ముడావత్ సరోజ చంద్రు నాయక్ తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ సరోజ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ,కొనుగోలు సజావుగా సాగాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ఈ సందర్భంగా అందరూ ప్రభుత్వం మద్దతు ధర వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య మాట్లాడుతూ గుండారం గ్రామం కేకే మహేందర్ రెడ్డి కి ఇష్టమైన గ్రామమని పైలెట్ విలేజ్ అని, సర్పంచ్ సరోజన అధ్యర్యంలో గ్రామాన్ని అభివృద్ధిలో కేక మహేందర్ రెడ్డి అభివృద్ధి వైపు తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండారం ఉప సర్పంచ్ జెట్టి కిషన్, పాలకవర్గ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుడిది రాజేందర్, ఏఎంసి వైస్ చైర్మన్ నందికిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ,మర్రి శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్, నవంబర్ 6(ప్రజా జ్యోతి): సామాజిక సేవకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలో అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్, గుర్రం రమేష్ గౌడ్ బీజేపీ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, నల్ల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్ల మనోహర్ రెడ్డి తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.నల్ల ఫౌండేషన్ ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. అందరితో కలివిడిగా ఉంటూ సౌమ్య స్వభావంతో ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళలు రేణుక, భాగ్యలక్ష్మి తో పాటు మొలుగూరి కనకయ్య గౌడ్, దొంగల రవీందర్, గాండ్ల శ్రీనివాస్, మొలుగూరి సంతోష్ గౌడ్, మొలుగూరి ఎల్లస్వామి గౌడ్, మోటం స్వామి, తూర్పాటి గణేష్, తూర్పాటి రవి, ఆదిత్య, కొత్తూరు సంపత్, కొత్తూరు లక్ష్మయ్య, పప్పు తిరుపతి, ఎలవేణి వేణు, కొత్తూరు తిరుపతి, బోనగిరి కనకయ్య, కొత్తూరు కనకయ్య, భువనగిరి చిరంజీవి, కొత్తూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షుడిగా ఆవునూరి రమేష్ ప్రమాణస్వీకారం

► నూతన కార్యవర్గానికి పలువురు నాయకుల అభినందనలు



సుల్తానాబాద్: నవంబర్ 6(ప్రజా జ్యోతి) శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక మండల నూతన అధ్యక్షుడిగా సుద్దాల గ్రామానికి చెందిన ఆవునూరి రమేష్ శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని కార్మిక భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడితో పాటు మండల కార్యవర్గ సభ్యులు కూడా తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆయిల రమేష్, కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన అధ్యక్షుడు ఆవునూరి రమేష్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓగుల రాజేందర్ నూతన అధ్యక్షుడు ఆవునూరి రమేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, వారి సమస్యల పరిష్కారంలో సంఘం కీలకపాత్ర పోషించాలని సూచించారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్మిక సంఘం ప్రతినిధులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లి నరసయ్య, ఆరెపల్లి రత్నం, న్యాతరి దేవేందర్ కుమార్, క్యాదాసి రమేష్, ఓగుల అంజయ్య,కస్తూరి రాజు,కల్వల మహేష్,న్యాతరి రాజేందర్,కొడిపాక సతీష్, ఎండీ అజ్జు, ఆరెపల్లి అమర్, కుడుదుల రమేష్, క్యాదాసి లచ్చయ్య, గున్నాల శ్రీనివాస్, ఇరుగురాల మల్లేష్, న్యాతరి మహేందర్, కల్వల రంగయ్య, ముక్క బాబురావు, ప్రతాప్, శ్రీనివాస్, క్యాదాసి శంకరయ్య, కుడుదుల సాయిరాం, ఎదుల్ల శంకరయ్య, ఆరెపల్లి రాయమల్లు, తిప్పారపు దివాకర్, నరసయ్య, రాజు, ఆసంపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలి

♦ ప్రతి పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలి: ఎస్టీయూ



ముస్తాబాద్: నవంబర్ 6 (ప్రజా జ్యోతి): పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధనేతర పనులకే పరిమితమవుతున్నారని,దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్టీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై పెరుగుతున్న బోధనేతర పనుల భారాన్ని తగ్గించి, ప్రతి పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ రోజుకో గూగుల్ ఫారం, ఆన్‌లైన్ పనులు, మధ్యాహ్న భోజన పథకం, ప్రశస్తి, విద్యార్థుల బూట్ల కొలతలు, 18 రకాల రిజిస్టర్ల నిర్వహణతో పాటు ప్రతి అంశంపై గూగుల్ మీట్‌లు,మండల,జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తోందని పేర్కొన్నారు. దీనికి తోడు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ల పేరుతో ఉపాధ్యాయులపై మరింత పని భారం మోపుతున్నారని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించాలా? లేక యంత్రాల్లా ఆన్‌లైన్ పనులు చేయాలా? అనే అయోమయంలో ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు న్యాయం చేయడం కష్టంగా మారుతోందన్నారు.ప్రాథమిక పాఠశాలల మనుగడను కాపాడేందుకు జీవో 25ను సవరించి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించడంతో పాటు బోధనేతర పనుల నిర్వహణకు ప్రతి పాఠశాలలో ఒక ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఎస్టీయూ రాజన్నసిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్,మండల అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు క్యాదరి వెంకటేష్ పాల్గొన్నారు.

8వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



సుల్తానాబాద్, నవంబర్ 6(ప్రజా జ్యోతి): పట్టణంలోని 8వ వార్డు అశోక్ నగర్ పాఠశాలలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేస్తోందన్నారు. వీటి ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగడంతోపాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్ రెడ్డి, అంగన్ వాడీ టీచర్లు నల్ల శ్రీలత, రమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రాజేశం, బోగిరి విజయకుమార్, వార్డు ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి

► మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్



మంథని, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): మంథని పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ వెల్లడించారు. మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు కలిసి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులు పూర్తయితే కూరగాయల వ్యాపారులకు, పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్కెట్‌లో వ్యాపారులకు, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్ లు పాల్గొన్నారు.

గురువుకు ఘన సన్మానం.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

కోనరావుపేట, నవంబర్. 06(ప్రజాజ్యోతి) గురువు సేవలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు తమ గురువుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు గణిత ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేసి, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా మార్గనిర్దేశం చేసిన నర్సయ్య సార్‌ను 1996–2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో నిర్వహించిన ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో మంచి మార్గంలో నడిచేలా ప్రోత్సహించిన గురువును శాలువాతో సన్మానించి గౌరవించారు. ఎన్నో సంవత్సరాల అనంతరం తమ గురువును కలుసుకోవడం పూర్వ విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ విద్యాభ్యాస సమయంలో నర్సయ్య సార్ అందించిన బోధనలు, క్రమశిక్షణ, మార్గదర్శకత్వం తమ జీవితాల్లో ఎంతో ప్రభావం చూపాయని తెలిపారు. గణిత విద్యను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ, తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో నర్సయ్య సార్ పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. గురువు అందించిన విద్య, క్రమశిక్షణ, విలువలు జీవితాంతం గుర్తుండిపోతాయని, తమకు విద్యాబోధన చేసిన గురువును గౌరవించుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. నర్సయ్య సార్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేసిన విద్యా సేవలను స్మరించుకున్నారు. గురువు–శిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ సన్మాన కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. పూర్వ విద్యార్థులు తమ గురువును గౌరవించుకోవడం పట్ల పాఠశాల వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు కొండం రమేష్, కుమ్మరి దిలీప్ కుమార్, శ్రీగాధ వేణు, బొల్లం దేవేందర్, లోకుర్తి పరమేష్, రాజరాపు రాజు తదితరులు పాల్గొన్నారు.



యువజన పార్లమెంట్‌లో గాయత్రి విద్యార్థిని హరిప్రియకు రాష్ట్రస్థాయి తృతీయ స్థానం

- ఒకే దేశం – ఒకే ఎన్నికల అంశంపై ప్రతిభ చాటిన విద్యార్థిని
- హరిప్రియను ఘనంగా సత్కరించిన కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజా జ్యోతి: వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ – 2027 రాష్ట్రస్థాయి పోటీల్లో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని హరిప్రియ ప్రతిభ చాటింది. గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి



కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చింది. "ఒకే దేశం – ఒకే ఎన్నికలు" అనే ప్రధాన అంశంపై నిర్వహించిన యువజన పార్లమెంట్‌లో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒకేసారి ఎన్నికల నిర్వహణ విధానం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రాముఖ్యతతో పాటు అమలులో ఎదురయ్యే సవాళ్లపై విద్యార్థులు తమ అభిప్రాయాలను సభలో సమర్థవంతంగా వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయి తృతీయ స్థానం సాధించిన హరిప్రియను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందించారు. వి ద్యార్థులు విద్యతోపాటు ఇలాంటి వేదికల్లో పాల్గొని త మ ప్రతిభను నిరూపించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకు లు కూడా హరిప్రియను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మల్లాపూర్లో ఖేత్ బచావో అభియాన్ అవగాహన సదస్సు!



గంగాధర 06/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ కోలెపాక కవిత – మల్లేష్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ మరియు కేవీకే, జమ్మికుంట ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త ప్రభాకర్ మాట్లాడుతూ .. వ్యవసాయంలో నేల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, భూసారం తగ్గకుండా భవిష్యత్ తరాలకు సైతం ఆరోగ్యకరమైన నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని తెలిపారు. పశుగ్రాస సాగు, పాడి సంపద గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. రసాయన ఎరువుల వినియోగాన్ని నేల పరీక్షల ఆధారంగా సమతుల్యంగా చేపట్టాలని, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేలలో పోషక సమతుల్యతను కాపాడుకోవచ్చని వివరించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ .. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, పెసర, మినుము ,వేరుశెనగ, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు తదితర పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయికృష్ణ, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొండయ్యపల్లిలో భూ భారతి రీ సర్వే ప్రారంభం!

- రంగంలోకి రెవెన్యూ యంత్రాంగం.. ముమ్మరంగా రీ సర్వే.



గంగాధర 06/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): రైతుల మధ్య చిచ్చు పెడుతున్న గట్ల పంచాయితీలు, సరిహద్దు గొడవలకు శాశ్వతంగా మోక్షం లభించబోతోంది. గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మక 'భూ భారతి' భూ రీ సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ సర్వే ద్వారా ప్రతి ఒక్కరి భూమికి సంబంధించిన హద్దులు పక్కాగా నిర్ధారణ అవుతాయని సర్పంచ్ మల్యాల తిరుపతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, జీపీఓ కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో 7న బహిరంగ వేలం

- జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ హక్కులకు వేలం
- రూ.50 వేల చొప్పున రెండు హక్కులు.. మరో హక్కుకు రూ.25 వేలు కనీస ధర



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజా జ్యోతి: పెద్దపల్లి జిల్లా దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో నిర్వహించనున్న జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ హక్కుల కేటాయింపునకు ఈ నెల 7న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ముద్దసాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలో సీల్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో భాగంగా పూలహారాలు, లడ్డూ, పులిహోర అమ్ముకునే హక్కుకు రూ.50 వేలు, కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకునే హక్కుకు రూ.50 వేలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కుకు రూ.25 వేలు కనీస ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఒక్కో హక్కుకు రూ.10000 చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించి, నిర్ణీత ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 21 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు వేలంలో దక్కించుకున్న హక్కులను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు నిర్ణీత సమయంలో వేలంలో పాల్గొనాలని ముద్దసాని శంకర్ సూచించారు.

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో యువకుడి దారుణ హత్య

- సిమెంట్ రాయితో తలపై పలుమార్లు కొట్టి హత్య



కరీంనగర్ క్రైం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో గురువారం అర్ధరాత్రి దారుణ హత్య చోటుచేసుకుంది. పాత కక్షల నేపథ్యంలో మద్ది సుధాకర్ అలియాస్ సిద్ధు (22) అనే యువకుడిని మిర్జా ఇబ్రహీం బేగ్ అలియాస్ సుఫియా (23) సిమెంట్ రాయితో తలపై పలుమార్లు కొట్టి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వన్ టౌన్ సిఐ రామచందర్ రావ్ తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సుధాకర్ అసభ్య పదజాలంతో దూషించడంతో ఇబ్రహీం బేగ్ కక్ష పెంచుకున్నట్లు తెలిసింది. గురువారం రాత్రి బస్టాండ్‌లోని మిడిల్ గేట్ వద్ద వాసవి లాడ్జి బోర్డు సమీపంలో సుధాకర్ నేలపై పడుకొని ఉండగా, ఇబ్రహీం బేగ్‌తో వాగ్వాదం జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన అతడు సమీపంలోని సిమెంట్ రాయితో సుధాకర్ తలపై పలుమార్లు బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో వివరించారు. ఘటన గురించి ఆటో డ్రైవర్లు సమాచారం ఇవ్వడంతో విధుల్లో ఉన్న బస్టాండ్ కంట్రోలర్ అంబటి వెంకట్ రామ్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అనంతరం బ్లూకోల్ట్స్ పోలీసుల సహాయంతో మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విధులు ముగించుకొని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ ప్రధాన లక్ష్యం

- కోనరావుపేట మండలంలో పార్టీ బలోపేతానికి కార్యాచరణ..
- గ్రామస్థాయిలో బూత్ కమిటీలను క్రియాశీలకం చేయాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ



కోనరావుపేట,నవంబర్. 06 (ప్రజాజ్యోతి)

కోనరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోనరావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయి ముఖ్య నాయకులతో పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయిలో పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కోనరావుపేట మండలంలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని,పార్టీసిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న కమిటీలను మరింత క్రియాశీలకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ లో పార్టీకి బలమైన నాయకత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని,కార్యకర్తలు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.త్వరలోనే కోనరావుపేట మండల వ్యాప్తంగా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడంతో పాటు, బూత్ స్థాయి అధ్యక్షుల సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం, రాబోయే కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించడం, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

›» ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, రైతుల ఇబ్బందులు, యువతకు సంబంధించిన సమస్యలు, సామాన్య ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మండల మరియు జిల్లా నాయకత్వానికి తెలియజేసి పరిష్కార మార్గాలను అన్వేషించాలని పేర్కొన్నారు.ప్రజలకు ఏ సమస్య ఎదురైనా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ముందుండి అండగా నిలవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవసరమైన పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రతి గడపకు వాటి సమాచారం చేరవేయాలని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ సంస్థాగత బలోపేతం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం అనే ప్రధాన లక్ష్యాలతో కోనరావుపేట మండలంలో బీజేపీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బైరగోని సురేష్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జింక వెంకటి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోతుకు మోహన్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాములు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఎడ్లసుధాకర్,చింతల పరశురాం, చీకటి మధు, మండల కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, నాయకులు బోయిని నర్సయ్య, వేల్పుల మహిపాల్,మైలారం వెంకటేశం,వెలిశాల శేఖర్, మల్లవేని అభి,పొన్నం మహేష్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీ విద్యార్థులకు విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ

- జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజుల ఫౌండేషన్ కోర్సులు
- నవంబర్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవికుమార్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజాజ్యోతి:విదేశాల్లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే మైనారిటీ వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత విదేశీ భాషల శిక్షణ అందిస్తోంది. తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజుల ఫౌండేషన్ కోర్సులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పదో తరగతి,ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధ మతాలకు చెందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకునే వారు విద్యార్హత ధ్రువీకరణ పత్రాల అసలు ప్రతులు, ఆధార్ కార్డు, ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు నవంబర్ 10వతేదీలోగా హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషామహల్, నాంపల్లి చిరునామాలో దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 040-23236112, 9059050062 నంబర్లలో లేదా directorsmcctelangana@gmail.com ద్వారా సంప్రదించాలని,పనిదినాల్లో ఉదయం 10.30నుంచి సాయంత్రం 5గంటల వరకు సమాచారం పొందవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవికుమార్ తెలిపారు.

చిన్న ఆచంపల్లిలో వరి ధాన్యాపు కొనుగోలు కేంద్రం ప్రారంభం!

- ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆదేశాలతో ముమ్మరంగా ఏర్పాట్లు.
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: సర్పంచ్ గుడి రజినీ - ప్రవీణ్ రెడ్డి
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు

గంగాధర 06/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): రైతులు తాము పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర పొందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, మండల పరిధిలోని చిన్న ఆచంపల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యాపు కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ గుడి రజినీ – ప్రవీణ్ రెడ్డి మరియు అధికారులు కలిసి అధికారికంగా ప్రారంభించారు. సర్పంచ్ గుడి రజినీ – ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనల ప్రకారం ప్రతి గింజా కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుమల్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముద్దం నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, ఉప సర్పంచ్ రణం తిరుపతి మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.వీరితో పాటు ఐకేపీ పర్యవేక్షకుడు రేగుల బాబు, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చిరుతమంగా, ఏపీఎం కుమారస్వామి, ఆర్ఐ సంతోష్‌కుమార్, జీపీఓ, సీఏ, మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఇల్లందకుంటను కరువు మండలంగా ప్రకటించాలి

► మండల సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానాలు



ఇల్లందకుంట, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):ఇల్లందకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, తహసీల్దార్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.సర్పంచులు మండలంలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇల్లందకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, అత్యవసర వైద్య సేవల కోసం మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలని, ఇల్లందకుంట–టేకుర్తి మధ్య రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని,దయాలసిస్ రోగులకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లకు తలుపుల సమస్యను పరిష్కరించాలని, టేకుర్తి–రాచపల్లి మధ్య రహదారికి మరమ్మతులు చేపట్టాలని, పాతర్లపల్లి వాగుపై వంతెన సమస్యను పరిష్కరించాలని సర్పంచులు కోరారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందేలా చూడాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

భీమేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్





వేములవాడ,నవంబర్,6: ప్రజాజ్యోతి. దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ తోట రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

తప్పిపోయిన వృద్ధురాలికి పోలీసుల భరోసా

► గంటల్లోనే వృద్ధురాలి ఆచూకీ

► కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలు



కరీంనగర్ క్రైం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): తప్పిపోయిన వృద్ధురాలిని గుర్తించి క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించి కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ బ్లూకోల్ట్స్ సిబ్బంది మానవత్వం చాటుకున్నారు.టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన దాసరి చిలుకమ్మ (63),తన కుమార్తె ఇంటికి వచ్చి కరీంనగర్‌లోని కొత్తిరాంపూర్‌లో ఉంటోంది.ఈ క్రమంలో ఈ నెల 5న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో నవంబర్ 6న సాయంత్రం 5 గంటల సమయంలో కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంకమ్మతోట ప్రాంతంలో బ్లూకోల్ట్స్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా,ఒంటరిగా తిరుగుతున్న వృద్ధురాలిని గుర్తించారు.ఆమె వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.అనంతరం ఆమెను క్షేమంగా అల్లుడు అడుపా మాధవరావుకు అప్పగించారు.తప్పిపోయిన వృద్ధురాలిని సత్వరమే గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన బ్లూకోల్ట్స్ సిబ్బందిని పోలీస్ అధికారులు అభినందించారు.

దీపాల వెలుగుల్లో ఎక్స్‌ప్లోరికా ‘రూపాలి సాయంత్రం’ వేడుకలు

► విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఫుడ్, క్రాఫ్ట్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణ



కరీంనగర్,నవంబర్ 6 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని రేకుర్తి రాజశ్రీ కన్వెన్షన్స్‌లో ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం ‘రూపాలి సాయంత్రం’ పేరుతో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారిలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దీపావళి నేపథ్య నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల, ఉపాధ్యాయుల సమన్వయంతో ఏర్పాటు చేసిన ఫుడ్, క్రాఫ్ట్ స్టాల్స్ సందర్శకులను అలరించగా, విద్యార్థుల కళాత్మక నైపుణ్యాన్ని చాటిచెప్పిన ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బీఆర్ఎస్వీ అభిలాష్ గౌడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



ధర్మారం,నవంబర్ 6 (ప్రజా జ్యోతి): బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పల్లె అభిలాష్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా అభిలాష్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని స్వయంగా ఇంటికి విచ్చేసి పరామర్శించడంతో పాటు, ఆప్యాయత, అభిమానం చూపించి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డికి పల్లె అభిలాష్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం పిఎఫ్ పనితీరుపై ప్రత్యక్ష పోరాటం

♦ టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి



గోదావరిఖని, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): సింగరేణిలో ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్ చెల్లింపులు తీవ్ర జాప్యం జరుగటం క్షమించరాని నేరమని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.శుక్రవారం గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఆర్జీవన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 1,2వ తేదీలలో ఉద్యోగి బ్యాంకు ఖాతాలో జమ కావలసిన పెన్షన్ డబ్బులు నవంబర్ నెలలో ఇప్పటికీ జమ కాకపోవడం సిగ్గుచేటని మండి పడ్డారు.దీంతో పెన్షనర్లు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వాపోయారు.సీఎం పిఎఫ్ సిబ్బంది పనితీరు వల్ల సింగరేణి ఉద్యోగులకు,రిటైర్డ్ ఉద్యోగులకు కలుగుతున్న అసౌకర్యానికి,నష్టానికి నిరసనగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని మాదాసు హెచ్చరించారు.దీపావళి పండుగ సమయంలో చేతిలో డబ్బులు లేక అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల వద్దకు పరిగెత్తుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం చేస్తున్న కార్మికులకు గడిచిన రెండు సంవత్సరాలుగా సీఎం పిఎఫ్ చీటీలను ఇవ్వడం లేదని,ఆన్ లైన్ లో తెలుసుకుందామని ప్రయత్నిస్తే ఎప్పటికీ సర్వర్ బిజీగా ఉందని సమాచారం వస్తున్నట్లు పేర్కొన్నారు.తక్షణమే గనులపైసీఎంపీఎఫ్ చీటీలను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కూతురి వివాహం కోసం, ఇల్లు,ఇంటి స్థలం కొనుగోలుకు సీఎం పిఎఫ్ నుంచి రుణం తీసుకుందామని దరఖాస్తు చేసి నెలల గడుస్తున్న వారికి రుణం మంజూరు చేయడం లేదని తెలిపారు. 11వ వేతన సవరణలో పెరిగిన పెన్షన్ డబ్బులను నేటికీ కూడా చెల్లించడం లేదని,ఏరియర్స్ ఊసే ఎత్తటం లేదన్నారు. సీఎం పిఎఫ్ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆయన తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన బొగ్గుగని కార్మికులకు పెన్షన్ ఆర్డర్ తయారు చేయడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతున్నది, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జీతం ఎలాగూ రాదు పెన్షన్ కూడా సకాలంలో అందకపోవడం వలన అప్పులపాలు అవుతున్నారని పేర్కొన్నారు.నిర్ణీత సమయానుసారంగా ప్రమోషన్లు కల్పించకపోవడం వలన కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని,కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేయడం, యాజమాన్యంతో వేదికలెక్కే నాయకులు కార్మికుల సంక్షేమాన్ని మర్చిపోవడం రిటైర్డ్ ఉద్యోగులను పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు.యూనియన్ ఆర్జీవన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన నాయకులు రాజేశం,దూటా శేషగిరి కొండ్ర అంజయ్య,దేవేందర్ ఫిట్ సెక్రటరీలు ఉప్పులేటి తిరుపతి,రవీందర్ అప్పర్ పాషా మీసా రాజు,భాస్కర్ నరేష్, దేవేందర్, ఆరిఫ్, సతీష్ పాల్గొన్నారు.

మల్కపేటలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేత చల్మెడ



కోనరావుపేట,నవంబర్. 06(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. నారాయణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. నారాయణ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, వారి బాధలో భాగస్వాములయ్యారు.అతని వెంట బీఆర్ఎస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు భూమి రెడ్డి, మహేందర్, అంజ య్య, తిరుపతి, నాగరాజు తదితరులు ఉన్నారు.

బీరువా ఖాళీ చేసిన దొంగలు!



గంగాధర 06/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతుగంటిపల్లి (ఆర్/ఓ) వెంకంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల నర్సింహులు (52), నవంబర్ 5న సాయంత్రం సుమారు 04:00 గంటలకు తన ఇంటికి తాళం వేసి వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లాడు. తిరిగి నవంబర్ 6న ఉదయం సుమారు 06:30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించాడు. వెంటనే ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టిలోపలికి ప్రవేశించి బీరువాలో భద్రపరిచిన 5 గ్రాముల బంగారు వస్తువులు,మరియు నగదు రూ.5,000/- సొత్తును గుర్తు తెలియని ఇంట్లోకి ప్రవేశించి దొంగలించినట్టు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటన స్థలాన్ని పరిశీలించి, దొంగతనానికి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి,దొంగిలించబడిన సొత్తును రికవరీ చేసేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు.

ఇందుర్తి లో భారీ కార్డన్ సెర్చ్

■ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

చిగురు మామిడి /నవంబర్ 06, ప్రజా జ్యోతి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నేరాలను అణచివేయడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు నిఘా వర్గాలను మరింత పదును పెట్టారు. ఇందులో భాగంగానే చిగురు మామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలో పోలీసులు శుక్రవారం ఉదయం భారీ ఎత్తున కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్డన్ సెర్చ్ కొనసాగింది. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, అనిల్ కుమార్, కొత్తపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్,స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ బలగాలు గ్రామాన్ని పూర్తిగా వారి ఆధీనంలోకి తీసుకుని ఇంటింటా సోదాలు నిర్వహించారు.ఈ తనిఖీల సమయంలో సరైన ధృవపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి, జరిమానా విధించారు. ఏసీపీ విజయ్ కుమార్ కార్డన్ మరియు సెర్చ్ అనంతరం గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..నేటి యువత గంజాయి, గుట్కా, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిరంతరం కన్నేసి ఉంచాలని సూచించారు. గ్రామాల్లో చిన్నపాటి గొడవలు జరిగినా ఆవేశానికి లోనై దాడులు చేసుకోవడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వంటి చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడవద్దని హెచ్చరించారు.గ్రామంలో ఎవరికైనా ఎలాంటి సమస్యలు, వివాదాలు ఉన్నా సరే ఎవరూ భయపడకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని కోరారు.స్టేషన్‌కు వస్తే చట్టపరంగా పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు రకరకాల మాయమాటలతో అమాయకుల డబ్బులు కాజేస్తున్నారని, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్డన్ సెర్చ్‌లో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు అనిల్ కుమార్, బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు బండి నేని జగదీశ్వర్, అరుణ్, నరేందర్ రెడ్డి, తిరుపతి, పోలీసు బలగాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర ప్రయాణం

- సైకిల్ యాత్ర ముగించుకొని గ్రామానికి చేరుకున్న అమ్మ కుమార్కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



ముత్తారం,నవంబర్ 06 (ప్రజా జ్యోతి) తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతను చాటడంతో పాటు,రాష్ట్రంలో వ్యవసాయ రంగం మళ్లీ పచ్చదనంతో కళకళలాడాలనే ఆకాంక్షతో చేపట్టిన బీఆర్ఎస్ యువకుల సైకిల్ యాత్ర విజయవంతంగా ముగిసింది. మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు ఎనిమిది రోజుల పాటు సుమారు 400 కిలోమీటర్లు సైకిల్పై ప్రయాణించి యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో పెద్దపల్లి జిల్లాకు చెందిన పదిమంది యువకులు ఈ యాత్రలో పాల్గొన్నారు.ఈ యాత్రలో భాగంగా ముత్తారం మండల కేంద్రానికి చెందిన అమ్ము కుమార్ కూడా సైకిల్పై ప్రయాణించారు.యాత్రను విజయవంతంగా ముగించుకుని గురువారం ముత్తారానికి చేరుకున్న అమ్ము కుమార్కు మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ నాయకులు అమ్ము కుమార్ను అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్యే చంద్రమౌళి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్,గ్రామ ఉప సర్పంచ్ అమ్ము రజిత-శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు చల్ల సమ్మయ్య,రాగుల రవీందర్,రాగుల సంతోష్,కళావేణ బాలమల్లు,సిద్ధ శ్రీనివాస్,సముద్రాల మహేందర్,తుండ్ల చందు,తాటిపాముల వేణు,అమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

- ముత్తారం ఎమ్మార్వో ఆంజనేయులు



ముత్తారం,నవంబర్ 06(ప్రజా జ్యోతి) మండలంలోని విద్యార్థులకు ఓటు హక్కు పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,ప్రజాస్వామ్యం, రాజ్యాంగం,సార్వత్రిక ఓటు హక్కు విలువపై అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మార్వో ఆంజనేయులు సూచించారు.ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ఈఎల్సీ) ఆధ్వర్యంలో 9,10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్వో ఆంజనేయులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ)రాజబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని,ఓటు ద్వారానే మంచి సమాజం,సమర్థవంతమైన పాలన సాధ్యమవుతా యని పేర్కొన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా ఎదగాలంటే చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలు,పౌర బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ లక్ష్యంతోనే పాఠశాల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓదెలు,ఉపాధ్యాయులు కె.మహిపాల్,నర్సింగ్ రెడ్డి,సునీత,సతీష్ కుమార్, మంజు,కరుణ,మండల సమాఖ్య అధ్యక్షురాలు శోభారాణి పాల్గొన్నారు.


లారీ ఢీకొని ద్విచక్రవాహనదారుడికి తీవ్ర గాయాలు



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రెండో బైపాస్ రహదారిపై శుక్రవారం రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది.ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఎల్లారెడ్డిపేట కేసీఆర్ కాలనీకి చెందిన శివరాత్రి రాజును లారీ ఢీకొట్టడంతో ఆయన బైక్పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

కసాయిల చేతిలో ఖతమవుతున్న పాడి గేదెలు, కనుమరుగవుతున్న పాడి పరిశ్రమ

- అధికారుల కళ్లు కప్పి చీకటి వ్యాపారం



ముత్తారం, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) మండలంలో పాడి సంపద క్రమంగా కనుమ రుగ వుతోంది. పాలిచ్చే ఆవులు,గేదెలు కసాయిల చేతిలో ఖతమవుతుండటం రైతులను, పశు ప్రేమికులను కలవరపరుస్తోంది. ఇంట్లో మనిషిలా పెంచుకున్న గోవులను పశువుల కొరతతో పాటు పాడి పరిశ్రమకు సంబంధించిన, సబ్సిడీపై దాన పశుగ్రాసం లేక పశు వైద్య అధికారులు అందుబాటులో ఉండి పాడి రైతులను అవగాహనపరిచే వారు కరువైనరు. అందుకే పాడి రైతులు పశువుల ఆమ్మకానికి సరియైన వైద్యం అందక పశువులను అమ్మకానికి చేయక తప్పదం లేదనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా చూసిన కొంతమంది బేరగాళ్లు, దళారులు కాసులకు కక్కుర్తిపడి కసాయిలకు అమ్మేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పాడి ఆగిందని,వయసు మళ్లిందని పశువులను చేతులు మారుస్తున్నారు. తర్వాత ఆ పశువులు ఎక్కడికి వెళ్తున్నాయో ఎవరూ పట్టించుకోవడం లేదు.పత్రాలు లేకుండా రాత్రి వేళల్లో, తిండి,నీరు లేకుండా,కాళ్లుకట్టేసి,పరదా కప్పి పశువులను అమానుషంగా తరలిస్తున్నారని గ్రామాల్లో చర్చ జరుగుతోంది.మూగ జీవాల రోధన ఎవరూ వినడం లేదు.ఒక్కసారి వాహనం ఎక్కితే ఆ పశువు తిరిగి రావడం లేదన్నది గ్రామస్తుల ఆవేదన.అనుమతులు లేకుండా రవాణా, మితిమీరి పశువులను కుక్కడం వంటి ఎన్నో అక్రమాలతో అక్రమార్కులు అధికారుల కళ్లు కప్పి ఈ చీకటి వ్యాపారాన్ని సాగిస్తున్నారని పశు ప్రేమికులు చెబుతున్నారు.అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అనుమానాస్పద రవాణా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పాడి పరిశ్రమను కాపాడాలని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ర్యాలపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం షురూ

- కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్!



గంగాధర 06/నవంబర్/2026: (ప్రజాజ్యోతి): గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం (వడ్ల) కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దానే అనసూర్య – ఓదెలు రైతులతో కలిసి శుక్రవారం అత్యంత లాంఛనంగా ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, తొలి ధాన్యం బస్తాను తూకం వేయడం ద్వారా కొనుగోళ్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ..రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

బండి సంజయ్‌తో బీజేపీ జాతీయ అధ్యక్షుడి భేటీ

- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ



కరీంనగర్ బ్యూరో,నవంబర్ 6 (ప్రజాజ్యోతి): కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రలో తాను స్వయంగా పాల్గొంటానని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రకటించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై కాంగ్రెస్,ఇండీ కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు, ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియపై ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు కరీంనగర్‌లో చేపడుతున్న మహా పాదయాత్ర గురించి బండి సంజయ్ వివరించారు.ఈ నెల 5న కరీంనగర్‌కు రావాల్సి ఉన్నప్పటికీ ఇతర కార్యక్రమాల కారణంగా రాలేకపోయానని నితిన్ నబిన్ పేర్కొన్నారు. ఛట్ పూజ అనంతరం తప్పకుండా కరీంనగర్‌కు వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని బండి సంజయ్‌కు హామీ ఇచ్చారు. కరీంనగర్‌లో బీజేపీ శ్రేణుల ఉత్సాహాన్ని ప్రత్యక్షంగా చూడాలని ఉందని ఆయన పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

దీపావళి, కార్తీక మాస ఉత్సవాలకు వేములవాడ క్షేత్రం సిద్ధం: ఆలయ ఈవో





వేములవాడ,నవంబర్,6:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే దీపావళి మరియు పవిత్ర కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి తెలిపారు.శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం, శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం మరియు ఇతర పరివార ఆలయాలను వివిధ రకాల రంగురంగుల విద్యుత్ దీపాలతో మనోహరంగా అలంకరించినట్లు పేర్కొన్నారు.

›» భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు

కార్తీక మాసంలో క్షేత్రానికి విచ్చేసే భక్తజన సందోహాన్ని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం తరఫున పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టామన్నారు.క్యూలైన్లు అండ్ నీడ టెంట్లు: స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఎండ, వర్షం బారిన పడకుండా ప్రత్యేక నీడ టెంట్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లను క్రమబద్ధీకరించారు.

›» తాగునీటి సదుపాయం

క్యూలైన్లలో మరియు ఆలయ ప్రాంగణంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ట్యాప్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా, సేవా సంస్థల భాగస్వామ్యంతో ఉచిత తాగునీటి పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

›» సిబ్బంది విధులు

ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యం, భద్రత, దర్శనాల నిర్వహణ సజావుగా సాగేందుకు ఆలయ సిబ్బందికి వివిధ విభాగాల వారీగా ప్రత్యేక డ్యూటీలను కేటాయించినట్లు ఈవో వివరించారు.భక్తులందరూ ఆలయ నిబంధనలు పాటిస్తూ, స్వామివారి దర్శనం చేసుకుని మొక్కుబడులు తీర్చుకోవాలని ఈ సందర్భంగా ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి కోరారు.

మృతుల కుటుంబాలకు కొప్పుల ఈశ్వర్ పరామర్శ



ధర్మారం,నవంబర్ 6 (ప్రజా జ్యోతి): ధర్మారం మండలం బొట్లపనపర్తి గ్రామానికి చెందిన నేరేళ్ల మల్లమ్మ, చింతలపల్లి గ్రామానికి చెందిన కత్తెర్ల ఐలమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రచ్చపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు తాళ్ల రాజయ్య గౌడ్‌ను అనారోగ్యంతో బాధపడుతున్ననేపథ్యంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేదారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, పుస్కూరి రామారావు, ఆఖరి సత్యం, బీఆర్ఎస్ నాయకులు, ఆవుల శ్రీను,రాచురి శ్రీధర్,దోనికేని తిరుపతి గౌడ్, ఐతే వెంకటస్వామి, ఎండి ఆజాం, నారా ప్రేమ్ సాగర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చిగురుమామిడి/నవంబర్ 06/ప్రజా జ్యోతి చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐకెపి, సింగిల్ విండో,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, చిగురుమామిడి, ఇందుర్తి, బొమ్మనపల్లి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి, సుందరగిరి, లంబాడిపల్లి, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ చిట్టి మల్లారవీందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి గ్రేడ్ ఎ 2,461, సాధారణ రకం 2,441మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కనుకయ్య, ఎంపీడీవో రామ్మోహన్ చారి,ఆయాగ్రాముల సర్పంచులు ఆకవరం భవాని, ఏపిఎం మండల రజిత, సింగల్ విండో డైరెక్టర్లు, సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

కరీంనగర్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్యం, పారిశుధ్యం, పోషకాహారంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఆరోగ్యం, పారిశుధ్యంపై ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ, పోషకాహారం ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. రాకెట్ లెర్నింగ్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ అడిషనల్ డీఎంహెచ్ఓ ప్రభుదాస్, మహిళా సాధికారిక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ శ్రీలత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గురుకులంలో విద్యార్థుల మధ్య ఘర్షణ

- తోటి విద్యార్థిపై దాడి!
- ర్యాగింగ్ పేరుతో దాడి జరిగినట్లు ఆరోపణలు
- పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ





ధర్మారం,నవంబర్ 6 (ప్రజా జ్యోతి): విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుకుల విద్యాలయంలో విద్యార్థుల మధ్యఘర్షణ చోటుచేసుకోవడం కలకలం రేపింది.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేదారంలోని తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఓ విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ర్యాగింగ్ పేరుతో ముగ్గురు సహచర విద్యార్థులు ఓ బాలుడిపై భౌతిక దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనలో బాధిత విద్యార్థికి ఒంటిపై గాయాలైనట్లు తెలిసింది.గురువారం రాత్రి స్టడీ అవర్ ముగించుకుని వెళ్తున్న సమయంలో ముగ్గురు విద్యార్థులు బాధిత బాలుడిని అడ్డగించి, దుస్తులు విప్పించి ర్యాగింగ్‌కు పాల్పడటంతో పాటు భౌతికంగా దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో బాలుడి ముఖంపై, ఒంటిపై గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం బాధిత విద్యార్థి స్నానం చేస్తున్న సమయంలో గాయాలను గమనించిన వ్యాయామ ఉపాధ్యాయుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ దృష్టికి తీసుకెళ్లారు.

›» పోలీస్‌స్టేషన్‌కు చేరిన వివాదం..

ఘటనపై ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం అందించడంతో విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. బాధిత విద్యార్థితో పాటు దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ధర్మారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. బాధిత బాలుడి తల్లిదండ్రులు లేకపోవడంతో ఇతర కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా ధర్మారం ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని సూచించినట్లు తెలిపారు.

సాహిత్యకళానిధి...కపిలవాయి

- నలుగురుముఖ్యమంత్రుల చేసన్మానంపొందినఏకైకమహాపండితుడు...కపిలవాయి
- విక్కుర్తి.లక్ష్మినారాయణ ప్ర ధానోపాధ్యాయుడు





వేములవాడ,నవంబర్,6:ప్రజాజ్యోతి. పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకులు కపిలవాయి లింగమూర్తి 8వ,వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో కపిలవాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " కపిలవాయి పద్య రచనతో ప్రస్థానం ఆరంభమైనా, కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చారని, జానపద సాహిత్యం, పాలమూరు జిల్లాలోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు కపిలవాయి చేశారని, 70కి పైగా పుస్తకాలు రచించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డతర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నతొలి వ్యక్తి కపిలవాయి లింగమూర్తి అని, ఈయనకు కవి కేసరి అనే బిరుదు కూడా ఉందని, పాఠశాల విద్యను ఉర్దూ మాధ్యమంలో పూర్తి చేశాడని, ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు రాసి తెలుగులో విశారద ప్రమాణ పత్రాన్ని సంపాదించాడని, అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ (తెలుగు) పట్టా పొంది 1954లో నాగర్ కర్నూల్ జూతీయోద్యమ పాఠశాలలో తెలుగు పండితునిగా చేరారని,కపిలవాయి నడిచే 'విజ్ఞానసరస్వం'గా పేరుపొందాడని,పలు గ్రంథాలు,పరిశోధనలు రచించి సాహితీవేత్తగా పేరుపొందాడని, 2014లో తెలుగు విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా 'గౌరవ డాక్టరేట్' అందుకున్నాడని, 1954 నుంచి 1983 లో పదవీ విరమణ పొందే వరకు నాగర్ కర్నూల్ లోని జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి అక్కడే స్థిరపడ్డాడని, అనేక స్థలచరిత్రలు, దేవాలయాల కథలకు ఆయన ప్రాణం పోశాడని, మొత్తం 70 రచనలు ముద్రితమయ్యాయని, 11 రచనలు ద్విముద్రితాలు, 25 రచనలు ముద్రించాల్సి ఉందని, కపిలవాయి 'శతాధిక రచనలు' చేశారని, కపులవాయి కావ్యాలు, గీతాలు, శతకాలు, వచన సాహిత్యం, స్థల చరిత్రలు, బాల సాహిత్యం మొదలగు వివిధ సాహిత్య ప్రక్రియలలో రచనలు చేశారని, ఈయన రచనలపై పలువురు విద్యార్థులు పరిశోధనలు చేస్తున్నారని, ఇప్పటికీ కపిలవాయి రచనలపై వివిధ విశ్వవిద్యాలయాలలో ఆరు సిద్ధాంత గ్రంథాలు రూపొందినవని, కపిలవాయి కవితా కళానిధి, కవి కేసరి, వేదాంత విశారద,గురు శిరోమణి,సాహిత్య స్వర్ణసౌరభ కేసరి బిరుదులు పొందాడని, నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి,కల్వకుంట చంద్రశేఖరరావు నలుగురు ముఖ్యమంత్రులచే సన్మానాలు పొందిన ఏకైక మహా పండితుడని, తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారం, బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం, బ్రౌన్ సాహిత్య పురస్కారం, నోరి నరసింహశాస్త్రిపురస్కారం,కందుకూరి రుద్రకవిపురస్కారం,పులికంటి సాహితీ పురస్కారం, బి. ఎన్. శాస్త్రి స్మారక పురస్కారం మొదలైన ఎన్నో సత్కారాలను పొందాడని, 2016లో తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం అందుకున్నాడని" పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

- బాధితులకు వడ్డీతో సహా డబ్బులు చెల్లించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ



కరీంనగర్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లు ఐక్యంగా ఉండి ఉద్యమిస్తేనే సమస్య పరిష్కారమవుతుందని అన్నారు.శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్ల అసోసియేషన్ జిల్లా సమావేశం బండారి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పశ్య పద్మ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజలు తమ కష్టార్జితాన్ని పిల్లల భవిష్యత్తు కోసం అగ్రిగోల్డ్ సంస్థలో పెట్టుబడిగా పెట్టగా, సంస్థ చేతులెత్తేయడంతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో బాధితుల ఉద్యమాల ఫలితంగా అక్కడి ప్రభుత్వం కొంతమేర డబ్బుల చెల్లింపునకు బాధ్యత తీసుకుందని తెలిపారు. అదేతరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా బాధితులు చెల్లించిన సొమ్మును వడ్డీతో సహా తిరిగి ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ సంస్థకు అనుమతులు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా ప్రత్యేక చొరవ

- పీఎం రహత్ పథకం అమలుపై ఆసుపత్రుల సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఆరోగ్యశ్రీ జిల్లా బృందం నాయకుడు బోనగిరి సురేష్
- పథకం మార్గదర్శకాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన
- బాధితుల నమోదు, ఆన్‌లైన్ ప్రక్రియలపై ప్రత్యేక శిక్షణ
- నగదు రహిత వైద్య సేవలు సకాలంలో అందేలా సూచనలు





జగిత్యాల, నవంబర్ 06 ప్రజాజ్యోతి రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి రహత్ పథకం విజయవంతంగా అమలయ్యేలా ఆరోగ్యశ్రీ జిల్లా బృందం నాయకుడు బోనగిరి సురేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ పథకంపై జిల్లాలోని ఎంపానెల్డ్ ఆసుపత్రుల సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పథకం అమలు తీరుపై సమగ్ర అవగాహన కల్పించారు.పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు అందించేనగదురహిత వైద్య సేవలు,బాధితుల నమోదు విధానం, ముందస్తు అనుమతి ప్రక్రియ,పోలీస్ శాఖ ద్వారా వచ్చే కేసుల పరిశీలన, ఆమోద ప్రక్రియ వంటి కీలక అంశాలను సిబ్బందికి వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో బాధితుల వివరాల నమోదు,సమాచార నవీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు.ప్రమాద బాధితులు ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక కారణాలతోనో, నమోదు ప్రక్రియలో జాప్యం వల్లనో బాధితులకు చికిత్స ఆలస్యం కాకుండా చూడాలని సురేష్‌సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవడం ద్వారా పథకం ప్రయోజనాలు అర్హులైన బాధితులకు పూర్తిస్థాయిలో అందుతాయని వివరించారుఈ శిక్షణ కార్యక్రమంలో ఈడీఏఆర్ జిల్లా మేనేజర్ అనిల్ కుమార్‌తో కలిసి బోనగిరి సురేష్ సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని నెట్‌వర్క్ ఆసుపత్రుల సిబ్బంది, ఆరోగ్యమిత్రాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మామిండ్ల లక్ష్మీ రాజంకు ఘనంగా జన్మదిన వేడుకలు



వేములవాడ,నవంబర్,6:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణంలోని 26వ వార్డు కు చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు మామిండ్ల లక్ష్మీ రాజం జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.లక్ష్మీ రాజం పుట్టినరోజును పురస్కరించుకుని వార్డు ప్రజలు, నాయకులు, అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మామిండ్ల లక్ష్మీ రాజం అందరితో ఆత్మీయంగా మెలుగుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. స్నేహశీలత, సేవాభావం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు.శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో లక్ష్మీ రాజం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని,రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఈ సందర్భంగా నాయకులు, వార్డు పెద్దలు, అభిమానులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.తన జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహించి, ప్రేమాభిమానాలతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మామిండ్ల లక్ష్మీ రాజం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలతో 26వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది.

ఎరువుల దుకాణాల్లో డీఏఓ ఆకస్మిక తనిఖీలు

- అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు





ఎండపల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను (డి ఏ ఓ) జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్లుల పుస్తకాలు, ఈ–పాస్ యంత్రాల్లో నమోదైన నిల్వల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా రశీదు అందజేయాలని వ్యాపారులకు సూచించారు.అనుమతులు లేని, నాణ్యత ప్రమాణాలు పాటించని విత్తనాలు, పురుగుమందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా సంబంధిత దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని డీఏఓ స్పష్టం చేశారు. తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ పాల్గొన్నారు.

ఆధార్ వివరాల పరిశీలన, నవీకరణలో ప్రగతి పాఠశాల 100 శాతం లక్ష్యం పూర్తి



రాయికల్ నవంబర్ 06 (ప్రజాజ్యోతి) విద్యార్థుల ఆధార్ నమోదు వివరాల పరిశీలన, ధ్రువీకరణ,నవీకరణప్రక్రియలో రాయికల్‌లోని ప్రగతి పాఠశాల 100 శాతం లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విషయాన్ని పాఠశాల ఆధార్ ఆపరేటర్ రవీందర్ రావు వెల్లడించారు.పాఠశాలలో విద్యార్థుల ఆధార్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన వివరాల నవీకరణ ప్రక్రియను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 100 శాతం ప్రక్రియ పూర్తయినట్లు ధ్రువీకరిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్‌కు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్ వివరాలు సక్రమంగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలు, విద్యా సంబంధిత సేవలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఆధార్ నమోదు,వివరాల పరిశీలన,నవీకరణప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఆధార్ ఆపరేటర్ రవీందర్ రావును అభినందించారు. విద్యార్థులకు సంబంధించిన ప్రభుత్వ మార్గదర్శకాలను పాఠశాలలో ఎప్పటికప్పుడు అమలు చేస్తూ అవసరమైన సేవలను అందిస్తామని తెలిపారు.

పాలు గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



గొల్లపల్లి నవంబర్ 6 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలకాని రాజన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారుగత కొన్నిరోజులుగా రాజన్న అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న కొప్పుల ఈశ్వర్ స్వయంగా రాజన్న నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు రాజన్నకి అందుతున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు అధైర్యపడవద్దని మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు పూర్తి భరోసానిచ్చారు రాజన్న త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోస్కుల జలంధర్ ఆవుల సత్యం కనుకుంట్ల లింగారెడ్డి తిరుపతి గౌడ్ రాగం శంకర్ మోహన్ రెడ్డి మల్లారెడ్డి నక్క శంకర్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా బైన మహేష్ పటేల్ నియామకం

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ పటేల్



మెట్ పల్లి, నవంబర్ 6,ప్రజా జ్యోతి:మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా బైన మహేష్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పటేల్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బైన మహేష్ పటేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, మున్నూరు కాపు సమాజ ఐక్యతకు,హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ నియామక కార్యక్రమంలో బైన మల్లేష్ పటేల్, తేలు మారుతి పటేల్, బెల్లాల గంగాధర్ పటేల్, కోలా రమేష్ పటేల్, మార్గం నరేష్ పటేల్, దేశెట్టి భూమేష్ పటేల్ తదితరులు పాల్గొని బైన మహేష్ పటేల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



కొడిమ్యాల,నవంబర్ 6,(ప్రజాజ్యోతి): మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జడ్పీ సీఈవో పల్లికొండ నరేష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జలసిరి, మ్యాజిక్ సోక్‌పిట్లు, ఫామ్ పాండ్లు, కమ్యూనిటీ ఫామ్ పాండ్లు, అంగన్‌వాడీ భవనాలు, బాత్‌రూమ్‌లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పశువుల కోసం పచ్చగడ్డి పెంపకానికి రైతుల ఎంపిక, నీటి తొట్ల నిర్మాణానికి అవసరమైన పనుల గుర్తింపుపై చర్చించారు. ప్రతిరోజూ కూలీల సంఖ్యను పెంచి ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.పనుల ఎంపిక,అమలు,పురోగతిపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీవో భగవాన్ రెడ్డి, ఏపీవో సతీష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ విక్రయాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

- రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు



జగిత్యాల, నవంబర్ 6, ప్రజాజ్యోతి. జిల్లాలో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా, అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకునేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు విస్తృత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం కోరుట్ల, మెట్‌పల్లి పట్టణ పరిధిలోని రెండు హోల్‌సేల్ దుకాణాలు, ఆరు రిటైల్ దుకాణాలు, ఒక రైస్ మిల్లును జిల్లా పౌరసరఫరాల అధికారి, తూనికలు కొలతల శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో బియ్యం బస్తాలపై ఉన్న అసలు ధరల లేబుళ్లను మార్చి అధిక ధరలకు విక్రయిస్తున్న రెండు వ్యాపార సంస్థలను గుర్తించారు. దీంతో తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆయా సంస్థలపై కేసులు నమోదు చేశారు. తనిఖీల సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది దుకాణాలు, గోదాముల్లోని బియ్యం నిల్వలను పరిశీలించారు. ధరల పట్టికలు, తూకాలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రతి దుకాణం, రైస్ మిల్లు ఎదుట రోజువారీ నిల్వలు, ప్రభుత్వం నిర్ణయించిన విక్రయ ధరల బోర్డులను ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ పత్రాలను అందుబాటులో ఉంచాలని, రోజువారీ కొనుగోళ్లు, అమ్మకాల వివరాలను స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే 26 కిలోల బస్తా పేరుతో 24 లేదా 25 కిలోల బియ్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, అక్రమ నిల్వలు, ధరల మార్పులు, తూకాల్లో మోసాలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం గుర్తిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్లకు రాష్ట్రస్థాయి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల, నవంబర్ 6, ప్రజాజ్యోతి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 3న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతికి, సాధికారతకు విశేషకృషి చేసిన ఉత్తమ వ్యక్తులు, సంస్థలకు రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల నుంచి రాష్ట్రస్థాయి పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, అవార్డులకు సంబంధించిన వివరాలు, పూర్తి మార్గదర్శకాలను అధికారిక వెబ్‌సైట్ [https://depwdsctgp.telangana.gov.in](https://depwdsctgp.telangana.gov.in?utm_source=chatgpt.com) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్దేశిత గడువులోగా అంటే నవంబర్ 16, 2026లోపు తమ దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

విద్యుత్ షాక్‌తో పది నెలల చిన్నారి దుర్మరణం



ఎండపల్లి, నవంబర్ 6, ప్రజాజ్యోతి విద్యుత్ షాక్‌తో పది నెలల చిన్నారి మృతి చెందిన హృదయ విదారక ఘటన జగిత్యాల జిల్లా రాజారాం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన విభూది తిరుపతి పాత సామాన్లకు ఉల్లిగడ్డలు మార్పిడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన పనుల నిమిత్తం తూకం మిషన్‌కు ఛార్జింగ్ పెట్టి ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా, ఆయన చిన్న కుమార్తె అమ్ములు (10 నెలలు) పాకుతూ వెళ్లి ఛార్జింగ్‌లో ఉన్న మిషన్‌ను తాకింది. దీంతో విద్యుదాఘాతానికి గురై చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనపై తండ్రి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్నారి మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పది నెలల పసి పాప మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) అధ్యక్షుడిగా :నరేష్





గొల్లపల్లి నవంబర్ 6 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు .సంఘం అధ్యక్షుడిగా జేరిపోతుల నరేష్ ప్రధాన కార్యదర్శిగా చెవులమద్ది రమేష్, గౌరవ అధ్యక్షులుగా చెవులమద్ది హనుమాన్లు చిర్ర దిలీప్ ఉపాధ్యక్షులుగా నక్క అశోక్, జంగిలి శ్రీనివాస్ సలహాదారుగా చెవులమద్ది గంగాధర్ కోశాధికారిగా చెవులమద్ది మల్లేష్, ప్రచార కార్యదర్శిగా చెవులమద్ది తిరుపతిని ఎన్నుకున్నారు వీరితో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు జేరిపోతుల నరేష్,కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

స్నేహితుడి ఇంట్లోనే చోరీ.. యువకుడి అరెస్ట్



మెట్‌పల్లి, నవంబర్ 6,ప్రజాజ్యోతి: పట్టణంలోని రెడ్డి కాలనీలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ కేసును మెట్‌పల్లిపోలీసులు ఛేదించారు. ఈ కేసులో చైతన్య నగర్‌కు చెందిన ఇందూరి నవీన్ (26) అనే యువకుడిని నవంబర్ 6న అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 14న తలారి లావణ్య @ ప్రేమలత ఇంట్లోని బీరువా లాకర్‌లో దాచిన సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా బాధితురాలి కుమారుడి స్నేహితుడైన ఇందూరి నవీన్‌పై అనుమానం రావడంతో పోలీసులు విచారించగా, అక్టోబర్ 3న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆభరణాలు దొంగిలించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మణప్పురం గోల్డ్ లోన్స్‌లో మూడు విడతలుగా బంగారం తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులను అప్పులు చెల్లించడానికి, వ్యక్తిగత ఖర్చులకు వినియోగించినట్లు వెల్లడించారు. నిందితుడి నుంచి బంగారం తాకట్టుకు సంబంధించిన సెల్‌ఫోన్, రసీదులు, స్టేట్‌మెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మెట్‌పల్లి జేఎఫ్‌సీఎం కోర్టు ముందు హాజరుపరిచారు.

కల్లూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోరుట్ల రూరల్, నవంబర్ 6(ప్రజా జ్యోతి) కల్లూరు గ్రామంలో ఈరోజు ఐకేపీ (IKP) సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికాంగ్రెస్‌రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చిట్నేని లత రమేష్ ప్రారంభించారు.ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు గారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకొని, మద్దతు ధర పొందాలనిసూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగస్వామి , అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి , వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, వార్డు సభ్యులు తర్రా సునీత రాజేష్ , రామగిరి శ్రీధర్ , సంకే ప్రవంతి , గజం గంగాధర్ , గ్రామ రైతులు దొంతుల దేవేందర్ ,గజం కిషన్ ,ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత , ఐకెపి సెంటర్ సిబ్బంది, గ్రామ రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా గ్రామంలోని రైతులకు ధాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు.

మంత్రి ఆదేశాలతో చర్లపల్లికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్

- సర్పంచ్ చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం



ఎండపల్లి, నవంబర్ 6, ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పడిగం లావణ్య మొగిలి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేయడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తయింది. కాగా గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, అంతరాయాల సమస్యకు పరిష్కారం లభించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసిన సర్పంచ్ పడిగం లావణ్య మొగిలికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభం



కొడిమ్యాల, నవంబరు 6,(ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో సేవాభావం,నాయకత్వ లక్షణాల పెంపునకు ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏడు రోజుల శీతాకాల శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేరెళ్ల మహేష్ శిబిరానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ పి.గోపాల్ మాట్లాడుతూ..శిబిరంలో పారిశుద్ధ్యం, ఎల్‌నినో ప్రభావం, మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు వి.రమేష్, అధ్యాపకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.